నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

JAGTIAL

పేజీలు : 12
PAGES



సిరిసిల్ల: యువ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్






## రైతన్నను ఆగం చేసిన కాంగ్రెస్..

# అండగా బీఆర్‌ఎస్

- స్వరాష్ట్రంలో బాసటగా ముఖ్యమంత్రి కేసీఆర్
- 24గంటల కరెంట్, సాగునీటితో పండుగలా ఎవుసం
- రైతుబంధుతో తొలిగిన పెట్టుబడి ఇబ్బందులు
- నాడు చనిపోతే ₹1.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికే ముప్పతిప్పలు
- నేడు ఇంటికే వస్తున్న ₹5 లక్షల బీమా
- జీర్ణించుకోలేకపోతున్న హస్తం పార్టీ
- నాటి నుంచి నేటి వరకు అన్నదాతలపై అక్కసు
- సమైక్య రాష్ట్రంలో కరెంటు, సాగునీరు ఇవ్వలేక చేతులెత్తేసిన దుస్థితి
- వేలాది మంది ఆత్మహత్యలకు కారణం • తాజాగా ఎన్నికల వేళ రైతులపై మళ్లీ కుట్రలు
- ఫిర్యాదులతో బయపడుతున్న కుటిలబుద్ధి • భగ్గుమంటున్న రైతులు

సమైక్య రాష్ట్రంలో 58 ఏండ్ల పాటు పాలించిన కాంగ్రెస్, టీడీపీ రైతన్నను దగా చేశాయి. వ్యవసాయం కుదేలైనా.. రైతన్న అప్పులపాలై ఆత్మహత్యల బాటపట్టినా చోద్యం చూశాయి. అందులో హస్తం పార్టీ అయితే ఏకంగా అన్నదాతల జీవితాలతో చెలగాటమాడింది. 49 ఏండ్ల పాటు పాలించినా కనీస భరోసా ఇవ్వలేకపోయింది. నాడే కాదు, నేడు కూడా అదే తీరుతో ముందుకెళ్తున్నది. ఎన్నికల వేళ రైతుల ప్రయోజనాలకు అడ్డుపుల్లలు వేస్తూ, రైతు వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకుంటున్నది. కొద్దిరోజుల క్రితం 24 గంటల కరెంటు ఇవ్వడం వృథా.. మూడు గంటలే సరిపోతుందంటూ స్వయంగా టీపీసీసీ అధ్యక్షుడు రేంవత్‌రెడ్డి మాట్లాడిన విషయం తెలిసిందే. దీనిపై అన్నదాత కోపాగ్ని చల్లారక ముందే.. అదే పార్టీ మరో కుట్రకు తెరలేపింది. రైతుబంధును ఆపాలని ఏకంగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే లేఖ రాసి, హస్తం పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టారు. రెండు రోజులుగా రైతుల్లో ఆగ్రహం పెల్లుబికుతుండగా, ఇదే పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి 'రైతుబంధు దుబారా ఖర్చు' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఒకరి తర్వాత మరొకరు కాంగ్రెస్ అసలు రంగును బయటపెడుతుండగా, కర్షకలోకం భగ్గుమంటున్నది.

**- కరీంనగర్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

.. 11లో

..మధ్యపేజీలో

### కాంగ్రెసోళ్లకు రైతుల ఉసురు తగుల్తది



రైతుల నోటి కాడ కూడు లాక్కున్న కాంగ్రెసోళ్లకు రైతుల ఉసురు తగుల్తది. రైతులు మంచిగుంటే ఓర్వలేక రైతుబంధును అడ్డుకుంటుంది. కాంగ్రెస్ పాలనలో మస్తు ఇబ్బందులు పడ్డం. అపుడు బోర్లు వేసిన పడక పోగా చేతికొచ్చిన పంట సైతం ఎండిపోయేది. అంతో ఇంతో పండితే కొనేటోళ్లు గూడ లేకుండ్రి. ఇపుడు కేసీఆర్ సారు మల్యాల మండలంలోని పోతారం గ్రామ పెద్ద చెరువును నింపేందుకు రామన్నపేట శివారులో వరద కాలువ వద్ద తూము కట్టిండు. ఆ నీళ్లను పోతారం చెరువులోకి వదులుతుండ్రు. దీంతో పోతారం పెద్ద చెరువుతో పాటు రాజారం, మోతే చెరువులు కూడా నిండుతున్నాయి. ఈ ప్రాంత భూగర్భ జలాలు మరింత పెరుగుతున్నాయి. పునర్జీవ పంప్ హౌస్ నిర్మాణంతో మస్తు పంటలు పండుతున్నయి. కేసీఆర్ సారే లేకుంటే మా బతుకులు ఆగమయిటేయి.

**- కొండ పలుకల ఉమాపతిరావు, రైతు, పోతారం (మల్యాల మండలం)**

## కులం, మతం కాదు..

# గుణం చూసి ఓటేయండి

**మాకన్నింటికీ రామన్నే ఉన్నాడని చెప్పండి**

- ఎన్నికల వేళ ఆగంకావద్దు.. ఆలోచించి ఓటేయండి
- రానున్న 30రోజుల్లో సైనికుల్లా పనిచేయండి
- అభివృద్ధిని సోషల్ మీడియాలో ప్రచారం చేయండి
- సిరిసిల్లతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- మీ రుణం తీర్చుకునే బాధ్యత మరోసారి ఇవ్వండి
- సిరిసిల్ల పట్టణ యువ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్

.. 2లో

'ఎన్నికల వేళ ఆగం కావద్దు. ఆలోచించి ఓటేయాలి. పనిచేసే వాళ్లను ఆశీర్వదించాలి. కులం, మతం కాదు.. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి వారో మీరే ఆలోచన చేయాలి. గుణం చూసి ఓటేయాలి. అన్నింటికీ మాకు 'రామన్నే' ఉన్నాడని చెప్పండి. రాబోయే 30రోజులు నా కోసం పనిచేయండి. ఐదేళ్లు మీకు సేవ చేస్తా. సిరిసిల్లతోనే నాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. నా రుణం మీరు తీర్చుకోవడం కాదు, మీ రుణం తీర్చుకునే బాధ్యత మరోసారి ఇవ్వండి' అని సిరిసిల్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర ఐటీ, మున్సిపల్ పరిశ్రమశాఖల మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లలోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన యువ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, యువతకు దిశానిర్దేశం చేశారు. ప్రతిపక్షాల అసత్యపు ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలని, సిరిసిల్ల అభివృద్ధిపై నాటి నేటి ఫొటోలతో సహా ప్రచారం చేయాలని సూచించారు. **- సిరిసిల్ల/సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 27**

# స్వరాష్ట్రంలోనే గిరిజనుల అభివృద్ధి

- తండాలను జీపీలుగా చేసి స్వపరిపాలన
- రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన గురుకులాల ఏర్పాటు
- జగిత్యాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్
- ఎమ్మెల్సీ ఎల్ రమణ
- జిల్లా కేంద్రంలో గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం



గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జగిత్యాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్

# అర్వింద్ ఏం ముఖం పెట్టుకుని వస్తుండు

- ఎంపీగా నియోజకవర్గానికి ఏమైనా చేసిండా?
- కాంగ్రెస్ తెలంగాణకు చేసిందేమీ లేదు
- ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దు
- బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఎమ్మెల్యేతో కలిసి ప్రచారం
- బీఆర్‌ఎస్‌లో చేరిన మహిళలు, యువకులు
- అడుగడుగునా ఘన స్వాగతం



వర్షకొండలో మహిళలకు మ్యానిఫెస్టో కరపత్రాన్ని అందిస్తున్న కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

.. 11లో



పెగడపల్లి: ఆరవల్లిలో ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆప్యాయంగా పలుకరిస్తున్న వృద్ధురాలు

## కాంగ్రెస్‌కు అధికారమిస్తే

# కర్ణాటక గతే

- విద్యుత్ కోతలతో రైతుల నరకయాతన
- తెలంగాణలో నీళ్లు, విద్యుత్‌కు కొదవ లేదు
- ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ప్రజా ఆశీర్వాద యాత్రకు నీరాజనం

.. 11లో